పత్రికా ప్రకటన-1

# జి.వి.ఎం.సి. పాఠశాలలకు మరిన్ని మౌలిక సదుపాయాలు

**- కమిషనర్ హరినారాయణన్**

- ఎం.జి.ఎం హైస్కూల్ ఆకస్మిక సందర్శన
- దోమల నివారణపై అవగాహన కార్యక్రమాల పరిశీలన
- దోమలపై దండయాత్ర, పరిసరాల పరిశుభ్రతపై ఉపాధ్యాయులు, విద్యార్థుల శ్రమదానం
- ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహణ
- విద్యా ప్రమాణాలతోపాటు శతశాతం ఫలితాలు సాధించాలి
- 27 పాఠశాలల్లో హ్యాండ్‌వాష్ ఎక్విప్‌మెంట్ అమర్చండి
- ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దండి

**విశాఖపట్నం, అక్టోబర్ 22:** అన్ని జి.వి.ఎం.సి. పాఠశాలలకు మరిన్ని మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. డాబాగార్డెన్స్‌లోని ఎం.జి.ఎం. హైస్కూల్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలు, ఉపాధ్యాయులు శ్రమదానంతో చెత్తను నిర్మూలించడం పట్ల ప్రశంసించారు. పరిసరాల పరిశుభ్రతకు, దోమలపై దండయాత్రకు ఇటువంటి శ్రమదానం ఉపకరిస్తోందని అభిప్రాయపడ్డారు. తొలుత దోమలపై దండయాత్ర, దోమల నివారణ డెంగూ, మలేరియా కారక దోమల వ్యాప్తి నిరోధం పట్ల బయోలజిస్ట్ విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రదర్శనలో తెలుసుకున్న అంశాలపై 8వ తరగతి విద్యార్థికి ప్రశ్నించి సరైన సమాధానం చెప్పడంతో అభినందించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మణకు ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందరు ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. 2015-16 సంవత్సరలో ఎస్.ఎస్.సి ఫలితాల శాతం 90గా పేర్కొనగా 2016-17 ఫలితాలలో శతశాతం ఫలితాలు సాధించడానికి ఇప్పటినుంచే కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తించడం వలననే విద్యాప్రమాణాలు పెంపొందడంతో బాటు శతశాతం ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందని అభిలషించారు. తదుపరి పాఠశాల ప్రాంగణంలో హ్యాండ్ వాష్ ఎక్విప్‌మెంట్‌ను పరిశీలించి 27 పాఠశాలల్లో అమర్చడానికి చర్యలు తీసుకోవాలని ఎడిసి (ఫైనాన్స్) ఎస్.ఎస్.పద్మను ఆదేశించారు. తదుపరి అన్ని తరగతులను పరిశీలించారు. అనతరం ఇస్కాన్ సంస్థ సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందజేయవలసిన మెటీరియల్, యూనిఫారంలు అందజేయవలసినదిగా ఆదేశించారు.

జివిఎంసి పాఠశాలల్లో శత శాతం ఫలితాల సాధన, పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించడం ద్వారా ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని అభిలషించారు.

డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సి.ఉషారాణి, ప్రధానోపాధ్యాయులు, వెంకటలక్ష్మణ, బయాలజిస్ట్ వై.మణి తదితరులు పాల్గొన్నారు.

**- పౌర సంబంధాల అధికారి**

పత్రికా ప్రకటన-2

# తాత్కాలిక చెత్తరవాణా కేంద్రంను మోడల్‌గా తీర్చిదిద్దండి

**- కమిషనర్ హరినారాయణన్**

- 52వవార్డులో పర్యటన
- చెత్త తరలింపును స్వయంగా పరిశీలించిన కమిషనర్
- 56వ వార్డు స్మశానవాటిక సందర్శన
- మరమ్మతులు నిర్వహించి సరిహద్దులను గుర్తించండి
- దోమలతో దండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించండి

**విశాఖపట్నం, అక్టోబర్ 22:** జోన్ - 5కు చెందిన 52వ వార్డులో ఏర్పాటు చేసిన తాత్కాలిక చెత్త రవాణా కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని జి.వి.ఎం.సి. కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. శనివారం క్షేత్రపర్యటనలో భాగంగా 52వ వార్డును సందర్శించారు.చెత్త తరలింపును స్వయంగా పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా నిర్వహించడం పట్ల అభినందించారు. తాత్కాలిక చెత్త రవాణా కేంద్రంలో ప్లాస్టిక్ సేకరిస్తున్న పిల్లలతో మాట్లాడి సాధక బాధకాలుతెలుసుకున్నారు. అనంతరం 56వ వార్డులో స్మశాన వాటికను సందర్శించి మరమ్మతులతో పాటు సరిహద్దులను గుర్తుంచాలని పేర్కొన్నారు. దోమలతో దండయాత్ర కార్యక్రమంలో ప్రజలతో మరింత అవగాహనన పెంపొందించాలని సూచించారు. అన్ని వార్డులలో దోమలతో దండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.

తాత్కాలిక తరలింపు కేంద్రంలో మొక్కలను నాటాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బాపిరాజు, ఎఎంఒహెచ్‌డా॥ఎస్. జయరాం, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు. .

**- పౌర సంబంధాల అధికారి**

---

పత్రికా ప్రకటన-3

# వాడవాడలా ఉద్యమ స్ఫూర్తితో దోమలపై దండయాత్ర

**- కమిషనర్ హరినారాయణన్**

**విశాఖపట్నం, అక్టోబర్ 22:** జి.వి.ఎం.సి. పరిధిలో దోమల రహిత విశాఖగా తీర్చిదిద్దడానికి అన్ని వార్డులలో ఉదయ స్ఫూర్తితో దోమలపై దండయాత్ర, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు శనివారం నిర్వహించినట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిఆదేశాల మేరకు నాల్గువ శనివారం దోమలపైదండయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆరోగ్య విశాగా రూపొందించాలని అభిలషించారు.కార్యక్రమంలో అందరు జోనల్ అధికారులు, ఎఎంఒహెచ్‌లు, ప్రజారోగ్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**- పౌర సంబంధాల అధికారి**